# మనసుకి దూరంగా

## వి. ప్రతిమ



శాంతాక్రజ్ ఎయిర్ పోర్టుకి అలా అలా పైకి లేచిన విమానంలో నుండి నా మనసు క్రిందికి దిగి బేగంపేట వైపుగా ప్రయాణిస్తున్నట్లుగా అన్పించిందో క్షణం. నిజమే... నాకు... నాకీ ప్రయాణం అంతగా యిష్టంలేదు.

"ఎక్కడ్నుండి వస్తున్నారు?" చనువుగా ప్రశ్నించాడు ప్రక్కనున్న మార్వాడి. చెప్పాను... "ఎక్కడికి? సొదీకా?" కుతూహలం చంపుకోలేదులా ఉంది.

"అవును" ముభావంగా సమాధాన మిచ్చి ఆలోచనలో పడిపోయాను.

నిజమేఁ నేను సౌదీకి వెళ్తున్నాను. నా మాతృ దేశంలో, నా ఈ జన్మభూమిలో సంపాదించలేని డబ్బుని అక్కడెక్కడో సూనె దేశాన ఒక్కసారిగా సంపాదించేసుకోవాలనే ఆశతో వెళ్తున్నాను... గల్ఫ్ దేశాలకి వలస వెళ్తున్న అనేకమంది అమాయకులైన భారతీయుల్లాగానే డబ్బు కోసం కేవలం డబ్బుకోసమే వెళ్తున్నాను.

ఏ నాటికైనా తాను గొప్ప ప్రయోజకుణ్ణవుతాననీ, చెల్లెళ్ళిద్దరి పెళ్ళిళ్ళు తానే చేస్తానని, దారిద్ర్యం బారినుండి కుటుంబాన్నంతా రక్షించగలిగే హీరోనని ఆశగా తానేదో చేస్తానని ఎదురుచూస్తోన్న అమ్మా, నిష్ప్రయోజనంగా తిని తిరుగుతున్నానంటూ అసహ్యించుకునే నాన్నా... వీళ్ళందర్నీ తృప్తి పెట్టడం కోసం, తన కిష్టం లేక పోయినా ఆ దేశానికి వెళ్తున్నాడు. ఒక్కసారిగా నా మనసు నెవరో గట్టిగా నొక్కి పిండేస్తోన్న భావన. ఆ సంకేతం మెదడును చేరి వెంటనే కంటిలో నీటిని నింపింది.

నన్నే గమనిస్తోన్న సేటు కంటితడిని చూస్తాడేమోనన్న భయంతో ఆదుర్దాగా తలతిప్పి మేఘాల్లోకి చూడ సాగాను.

"నువ్వుత్త ఇర్రేషనల్ ఫెలోవిరా... వుత్తి సెంటిమెంటల్ ఫూల్‌వి. ఆడపిల్లలా ఆ ఏడుపేంటి? ఈ సారి కంట్లో నీళ్ళు చూస్తే తంతానొరేయ్" శ్రీహరి చూశాడంటే యిప్పుడు అలానే అంటాడు... నిజమే శ్రీహరికి గుండె ధైర్యమెక్కువ. వాడంతటి తెలివి తేటలూ, ధైర్య సాహసాలూ తనకూ వున్నట్లయితే ఈనాడు తానిలా కాసుల కోసం కానిదేశానికి పరిగెత్తాల్సిన అవసరం వుండేది కాదేమో.

ఎంచక్కా బాగా చదువుకుని ఉన్నదేశంలోనే ఏదో గొప్ప ఉద్యోగంలో ఉన్నతమైన పదవిలో యిమిడి పోయి వుండే వాడు తను.

చదువూ, సంధ్యా లేకుండా, బిజినెస్ చేయడానికి చేతి నిండా పెట్టుబడి లేక అసలు ఏమీ కాలేని ఓ అనామకుడు ఒక్క సారిగా డబ్బులో మునిగి తేలాలంటే ఇదొక్కటే దగ్గరి దారని భారతీయులంతా భావిస్తున్నారు. (భ్రమ పడుతున్నారా?) అలా ఆలోచిస్తూ వెనక్కి వాలాను.

ఓ సారి ముఖం తుడుచుకుందామని జేబులోని కర్చీఫ్‌ని బయటకి లాగాను శూన్యం నిండిన జేబు చేతికి తగిలి మరోసారి గుండెల్లో శూన్యాన్ని నింపేసింది.

ఏజంటుకి కట్టాల్సిందంతా కట్టేశాక, తనక్కావల్సిన ఖర్చులన్నీ పూర్తయి సరిగ్గా రెండు వందలు మాత్రమే మిగిలింది తనవద్ద. బొంబేకి రావడానికి ముందురోజు రాత్రి రహస్యంగా కలసి ఎంత వద్దన్నా వినకుండా ఓ వంద నోటిచ్చింది మమత. మమత దగ్గర్నుండి అలా డబ్బు తీసుకోవడం తన కెంత మాత్రమూ సమ్మతం కాకపోయినా దానిమీద మమత వ్రాసిన "ఐ లవ్ యూ" అన్న అక్షరాలు మిలమిల లాడుతూ నా గుండె మీద వ్రాసిన భావన. ఆ భావన తోనే ఆ వంద నోటుని తీసి జేబులో దాచుకున్నాను.

ఇమిగ్రేషన్ రూములో ఆ చెకింగ్ ఆఫీసరు (ఆఫీసరని పిలవాలంటేనే వెగటుగా వుంది) మరీ అంత దారుణంగా

మాట్లాడగలడని తను ముందుగా వూహించలేక పోవడం దురదృష్టమే.లేక పోయినట్లయితే మరెక్కడైనా దాచుకుని వుండునేమో.

"నువ్వేం చేస్తావేయ్ః ఈ ఇండియన్ కరెన్సీతో... అక్కడికెళ్ళాక ఎలాగూ సంపాదనేగా" అనే భావం పలికేలా హిందీలో అని ఆ నోట్లని తన జేబులో కుక్కుకున్నాడు. నా చూపులకే శక్తి వున్నట్లయితే ఆ ఆఫీసరు అక్కడికక్కడే భస్మమై పోయివుండేవాడేమో అన్పించింది.

వెండి అంచుల్ని దిద్దుకున్న మేఘాల్లో నుండి దూసుకు పోతోన్న విమానం. ఆ విమానంలో కూర్చున్న నేనూ ఆ అనుభూతిని మనసుతో ఆఘ్రాణిస్తూ ఇంటి ధ్యాసలోనుండి బయట పడాలని ప్రయత్నం చేస్తోన్నాను.

అలా చూస్తోంటే

ఓ మేఘం పాదంతో వెనక్కి వంచిన తలని అందుకుంటోన్న నర్తకి భంగిమలా తోచింది. ఓ సారి యిలానే ఎక్కడికి ప్రయాణిస్తోంటే శ్రీహరికి ఓ అందమైన దృశ్యాన్ని చూపెట్టాను... వాడు చాలా సేపు చూసి

"చూడు రవీ నాకెంత చూసినా నువ్వు చెప్పిన దృశ్యం కన్పించడమే లేదురా. బహుశా కళాత్మక హృదయంతో చూడ్డం లేదేమో నేను" అన్నాడు. ఆ సంఘటన గుర్తొచ్చి నా పెదవులు విచ్చుకున్నాయి. శ్రీహరి ఆలోచనే గొప్ప స్పోర్టివ్‌గా వుంటుంది. అలాటి వ్యక్తి నా స్నేహితుడని చెప్పుకోవటానికి నేనెంతో గర్వ పడుతూంటాను.

* * * *

నేను సౌదీలో కాలుపెట్టి సరిగా వారం రోజులైంది.

నేనిక్కడికి ఎలక్ట్రీషియన్‌గా తీసుకు రాబడ్డాను. చిత్రమేమిటంటే ఇంతవరకూ నాకు కరెంటుకు సంబంధించిన ఏ పనీ అప్పగించ బడలేదు... పై పెచ్చు ఇక్కడ గుట్టలుగా వున్న రాళ్ళన్నిటినీ మరో ప్రదేశానికి చేర్చుతోన్న కూలీలతో పాటుగా నన్నూ ఆ పని చేయమంటూ ఆదేశించారు... నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"నేనీ పని చేయను... ఇందుకోసం కాదు నేనిక్కడికి వచ్చింది. నేను ఎలక్ట్రీషియన్‌గా వచ్చాను" అంటూ ఎవరికి చెప్పాలో నాకు తెలీదు.. అంతా కొత్త, అయోమయం... నేను పాతిక వేలు లంచం యిచ్చిన ఆ ఏజంటు యిక్కడ లేదు. అతడు ఇండియాలోనే వుంటాడు... నాలాటి మరికొంతమంది అమాయక చక్రవర్తులను గల్ఫ్ దేశాలకు పంపి వ్యాపారాన్ని సజావుగా కొనసాగిస్తూ... అందుకే ఎవర్ని ఎలా ప్రశ్నించాలో తెలీక ఆ కూలీలతో పాటుగానే పనిచేయ సాగాను... అయితే యిలాటి పన్నీ నేను ముందే విని వున్నాను. ఒక పని కంటూ తీసికెళ్ళి నీచమైన పనులు కూడా చేయిస్తారనీ... యెవరూ తెలీని ఆ పరాయి దేశంలో పరువు ప్రతిష్ఠల్ని పూర్తిగా వదులు కుంటేనే గానీ ధ్యేయాన్ని సాధించలేమనీ చాలామంది చెప్పగా వినివున్నాను. అందుకే రాళ్ళు మోసే ఈ కూలీపని మొదట బాధగా తోచినా తరువాత అలవాటు పడిపోసాగాను.

మరోవారం గడిచింది.

బొంబాయి నుండి మాతో పాటుగా ప్రయాణించిన ఓ షేక్‌గారి సహచరుడు ఆ రోజు మా వద్దకి వచ్చాడు.. ఎవరి కోసమో వెతుకుతున్నట్లుగా వుందాతడి ధోరణి.

"ఏమైంది సాబ్" ప్రశ్నించాడు నా ప్రక్కనున్న కూలీ.

"మొన్న నేను ఇండియా నుండి తీసుకొచ్చిన వాళ్ళలో ఒక ఎలెక్ట్రీషియన్ కన్పించడం లేదు... ఏమయ్యాడో తెలీడం లేదు" అంటున్నాడు అరబ్బీ భాషలో.

నాకు కొంచెం కొంచెంగా అర్థమవుతోంది.

దగ్గరగా వెళ్ళి వచ్చీరాని ఆ భాషలో వాడి కర్థమయ్యేలా సైగలు చేసి చెప్పాను.

"నీ పేరేంటిః" ప్రశ్నించాడు.

చెప్పాను... ఆ లిస్ట్‌లో నా పేరును సరిపోల్చుకుని

"సారీ భాయ్... ఫోర్‌మన్ పొరపాటు వలన యిలా జరిగింది" అన్నాడు. ఈ గడ్డలోని ఈ మనుషులకు కూడా యింత మర్యాదలు తెలుసా అంటూ ఆశ్చర్య పోవడం నావంతైంది. ఏమైతేనేం నేను ఏ పని కోసం అయితే కేటాయించబడి తీసుకు రాబడ్డానో, అదృష్ట వశాత్తూ ఆ పనే నాకు అప్పగించ బడింది.

కొద్ది కొద్దిగా యింటినీ, అమ్మనీ జ్ఞాపకాల్లోకి తెచ్చుకోరాదని నేను చేస్తోన్న ప్రయత్నం గట్టి పడ్తోంది... ఆ రోజు పనేమీ లేకపోవడంతో వరండాలో నిల్చుని ఆరుబయట ఈ వింత వాతావరణాన్ని పరిశీలిస్తున్నాను... ఈ అనంతమైన ఎడారి ప్రదేశంలో ఎందుకో హఠాత్తుగా నా మనసు స్పందించింది... మమత నా చెవిలో గుస గుస లాడుతున్నట్లుగా వుంది.

మమతతో నా పరిచయం అమిత వింతగా జరిగింది.

శ్రీహరి వాళ్ళ అక్కా వాళ్ళింట్లో వుండేవాడు. నేను తరచుగా శ్రీహరి కోసం వాళ్ళింటికి వెళ్తూండేవాడిని... శ్రీహరితో సమానంగా నన్నూ యెంతో ఆప్యాయంగా తమ్ముడి లాగే ఆదరించేది అక్క. అందుకే ఆ యింట్లో శ్రీహరి కున్నంత చనువూ వుండేది నాకు. ఓ రోజు సాయంత్రం నేను వెళ్ళేసరికి అక్కా, బావ యిద్దరూ లేరు. పిల్లలు ట్యూషను కెళ్ళినట్లున్నారు.

బయటి కెళ్దామంటూ నేను ప్రతిపాదించడంతో శ్రీహరి స్నానం చేసి వస్తానంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళాడు.

అప్పుడు మ్రోగింది ఫోను.

నేను వెళ్ళి తీశాను... బావగారి కోసమే అయివుంటుందని "హలో" చెప్పాను.

"హలోః రవి లేడా బావా?" నాజూగ్గా కోయిలలు ఫోన్లో కూర్చుని గానం చేస్తున్నట్లుగా ఎంత మార్దవం. ఇప్పటికీ నేను మమతను ప్రేమించడానికి ఎవరైనా కారణమడిగితే ఆ కంఠంలోని మెలోడీ అని ఖచ్చితంగా చెప్పగలను.

"రవినే మాట్లాడుతున్నాను" అన్నాను సంశయంగా... నాకు అప్పటికి ఫోన్లో మాట్లాడ్డం పెద్దగా అలవాటు లేదు. కొత్తనే చెప్పాలి.

"అరేః రవీ" ఆ కంఠంలో ఆశ్చర్యం.

"అరె... రవీః..." సెలయేరు గలగలమని ఫోన్లో ఆ వైపు నుండి ఈ వైపుకి ప్రవహించినట్లుగా నవ్విందామె, "రవిబాబూ, యింత పెద్ద వాడి వెప్పుడయ్యావు?" అంది.

"ప్లీజ్ మీకెవరు కావాలో చెప్పండి" అన్నాను కొంచెం అసహనంగా.

"నాకు రవి కావాలి" కవ్వింపుగా అన్నదామె.

"నేను రవినే" జలతారు పరదాలు కదిలి నట్లుగా మళ్ళీ నవ్వు.

సడన్‌గా నా బుర్ర పనిచేయడం మొదలు పెట్టింది.

"దిసీజ్ సిక్స్ డబుల్‌టూ ఫోర్"... మీకే నంబరు కావాలండీ."

"హ సిక్స్ డబుల్ టూ ఫోర్... నాకు ట్యూబు లైట్లు కావాలండీ... నప్లై చేయగలరా" అంటూ నవ్వుతూ పెట్టేసింది.

ఆ తర్వాత తెల్సింది వాళ్ళక్క కొడుకు పదేళ్ళ రవి కోసం అడిగిందని... అలా ఫోన్లో పరిచయమైన మమత తరచుగా అక్కడికి ఫోన్ చేసి నన్ను గురించి అడుగుతుండేది. అందులో ఎక్కువ సార్లు నేను అక్కడుండగానే వచ్చేవి. ఆ పరిచయం ముదిరి ప్రేమై కూర్చుంది.

"మనది ప్రేమ కాదు కేవలం ఇన్‌ఫాచ్యుయేషన్. ప్లీజ్ మనం స్నేహితులుగా వుండి పోదాం, కులాల ప్రాతిపదిక మీద గట్టిగా నిల్చుని వున్న మన తల్లి దండ్రులు మన పెళ్ళికి ఎంత మాత్రమూ ఒప్పుకోరు... ప్లీజ్ నా మాట విను.

"అసలు మన పెళ్ళి ప్రాక్టికల్ కాదు... టెన్త్ మూడు సార్లు ఫెయిలయి ఎలక్ట్రీషియన్ పని నేర్చుకుంటోన్న వాణ్ణి. బి.కామ్ పూర్తి చేస్తోన్న నీతో నాకు పెళ్ళా? వద్దు మమతా ప్రేమకు పెళ్ళే పరమావధి కాదు. నన్ను చేసుకుని నువ్వు బాధ పడ్డం కన్నా అసలు మనం పెళ్ళి చేసుకోక పోవడమే మంచిది" ఇలా ఎన్నో విధాలుగా మమతకి చెప్పి చూశాను. నా ప్రయత్నాలన్నీ వృధా ప్రయాసలయి పోయాయి.

గత సంవత్సరం ఓ పెద్ద బిల్డింగ్ కాంట్రాక్ట్ మీద మామయ్యతో కలిసి సిరిపూర్ వెళ్ళినప్పుడు ఎనిమిది నెలల పాటు అక్కడే వుండి పోవాల్సి వచ్చింది. ఆ ఎనిమిది నెలల్లోనూ నేను ఒక్కసారికూడా వుత్తరం వ్రాయలేదు... అలా దూరదూరంగా వుండి పోయినట్లయితే మమత నన్ను మర్చిపోగలదనీ, ఆ ఇన్‌ఫాచ్యుయేషన్నుండి బయట పడగలదనీ నా విశ్వాసం.

"ఊహూః" మమత ఇసుమంతైనా మారలేదు.

ఇప్పుడు మమతలో మరికాస్త మెచ్యూరిటీ వచ్చింది.

బి.కామ్ పూర్తి చేసి సి.ఎ.లో చేరే వుద్దేశంలో వుంది.

"నీ అభిప్రాయాన్ని మార్చుకున్నావా?" అంటూ ప్రశ్నించాను.

"ఓ సారి తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకునే అలవాటు నాకు లేదు. నీకిష్టం లేకపోతే చెప్పు. అలాగే విడిపోదాం. నా జీవితంలోకి మరొకర్ని ఆహ్వానించే ప్రసక్తి లేదు" తన అభిప్రాయాన్ని నిర్దిష్టంగా చెప్పి వడి వడిగా వెళ్ళిపోయింది మమత.

ఏదో పెద్ద శబ్దం విన్పించడంతో మమత ఆలోచన నుండి బయట పడ్డాను నేను.

"ఏంటేః యింకిప్పుడైనా చేస్తావా ఈ పని... మరీ భయం లేకుండా పోతోందే మరోసారి చూశానంటే చెప్పుచ్చుకు తంతాను... చెప్పు చేస్తావా ఈ పని. చేస్తావా మళ్ళీ... చెప్పు... నా పరువు తీస్తున్నావు గదే..." పక్క వాటాలో నుండి గట్టిగా వినవస్తోందా గొంతు, గద్దించినట్లుగా. స్పష్టమైన తెలుగు... ఆ తెలుగు వినగానే నా ప్రాణం లేచి వచ్చినట్లుగా అయింది. కానీ అతడి సంభాషణ...?

"ఇంతకీ ఎవరినై వుంటుంది?"

"పిల్లల్నా?... ఊహూః ఈ దేశానికి పిల్లల్ని తీసుకు రావడం కుదానా? ఏదో కావల్సినంత సంపా దించుకుని బయట పడ్డం తప్ప... మరి ఎవరై వుండవచ్చు. భార్యని కొప్పడుతున్నాడా? ఆ యింట్లో ఆడవాళ్ళుండగా నెప్పుడూ చూసినట్లు లేదు.

మళ్ళీ విన్పించిందా కేక.

ఈసారి ఎవరో ఎవరినో కొడ్తున్నట్లుగా, కర్ర నేల మీద బాదినట్లుగా వింత వింత శబ్దాలు. ఏమైతే అదవుతుందని వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాను.

అతడొచ్చి తలుపు తీశాడు...

"అయామ్ రవీంద్ర ఫ్రమ్ ఆంధ్ర ప్రదేశ్" చెప్పాను నన్ను నేను పరిచయం చేసుకుని అనుమానంగా లోపలికి చూస్తూ.

ఆ కుర్చీలో కూర్చున్నానే కానీ ముళ్ళ మీద కూర్చు న్నట్లుగా వుంది నా పరిస్థితి. ఇంతవరకూ దెబ్బలు తిన్న ఆ అభాగ్యురాలు లోపలి గదిలో ఏడుస్తుందేమో బహుశా. నా గుండె తరుక్కు పోయినట్లుగా అయింది. నేను అతడితో మాట్లాడుతూనే గది లోపలి కంటా చూస్తున్నాను.

నేను ఎదురు చూస్తోన్న ఆ స్త్రీ నాకంట బడలేదు కానీ ఓ మేలు జాతి "పిల్లి' లోపల్నుండి గునగునా నడుచుకుంటూ వచ్చి సుధాకర్ ప్రక్కగా నిల్చుని అతడి కళ్ళల్లోకి చూడసాగింది. తెల్లటి తెలుపు, నల్లని నలుపు కలగలిపిన చారలతో ఆ పిల్లి నున్నగా బొద్దుగా మెరుస్తోన్న కళ్ళతో అద్భుతంగా... వుంది. కళ్ళ మెరుపే కాకుండా ఆ జీవి తన కళ్ళల్లో భావాలను పలికిస్తోంది.

అసలు విషయం మర్చిపోయి ఆశ్చర్యంగా దానివైపే చూడసాగాను.

సుధాకర్ జాలిగా చూశాడోసారి దానివైపు

"మరెప్పుడూ అలా చేయవుగా_ బుద్ధిగా వుంటావుగా" అన్నాడు కొంచెం కోపాన్ని పలికిస్తూ కంఠంలో. ఆ పిల్లి అంతా అర్థమైనట్లుగా తలూపింది. మరో సారి గట్టిగా గద్దించి, ఆ తర్వాత ఓ క్షణమాగి ఆ పిల్లిని ఆప్యాయంగా, అపురూపంగా ఎత్తి ఒడిలో కూర్చోపెట్టు కున్నాడు సుధాకర్.

"ఏమైందండీ" క్యాజువల్‌గా ప్రశ్నించినట్లే అడిగాను.

"మరేం లేదండీ... ఇక్కడికి వచ్చిన కొత్తలో అనుకో కుండా ఓ వుదయం యిది నాకు కనిపించింది... అప్పట్నుండీ ఎంతో అపురూపంగా, దాదాపు పసిబిడ్డను సాకినట్లుగా పెంచుకొన్తున్నాను. యివ్వాళ ఉదయం ప్రక్కింట్లో కెళ్ళి పాలు త్రాగొచ్చింది. వాళ్ళేమో నాతో గొడవ. ఇక యిక్కడి వాళ్ళ సంగతి చెప్పాలా? అసలే వాళ్ళు స్థానికులు. మనం పరాయి దేశం నుండి కడుపు చేత్తో పట్టుకు వచ్చామని మనమంటే వాళ్ళ కెంతో తేలిక భావం... దానికి తోడు ఈ "పుశీ"గాడు యిలా చేసేప్పటికి వాళ్ళు విజృంభించేశారు.

"అసలెందుకు చెప్పండి... దీనికి నేనేం తక్కువ చేస్తున్నానని?" బాధగా చెప్పాడు సుధాకర్.

"ఇంట్లో మీరు తప్ప మరెవరూ లేరా?" అనుమానం తీరక యింట్లోకి చూస్తూ ప్రశ్నించాను.

"లేదండీ... మనదేశంనుంచే ఒక బెంగాలీ, ఒక మహారాష్ట్రియనూ వుండేవారు కానీ మొన్ననే సెలవు మీద వెళ్ళారు. ప్రస్తుతానికి నేనే బాస్‌ని" అన్నాడు నవ్వుతూ.

ఇక అప్పుడు నేను నవ్వాపుకోలేక పోయాను. అంత దాకా రాని నవ్వు సడన్‌గా అప్పుడే ఎందు కొచ్చిందో మరి. "అయితే యిందాకట్నుంచీ మీరు మందలిస్తున్నదీ, గద్దిస్తున్నదీ ఈ పుశీ నన్నమాట" నవ్వేస్తూ ప్రశ్నించాను.

"అవునండీ నా పరువు తీసిందని కొట్టాను కూడాను." బాధగా చెప్పాడు సుధాకర్.

ఈ కాసేపట్లోనే సుధాకర్ నాకు ఎంతో దగ్గరై పోయినట్లుగా తోచింది.

"ఏవూరు మీది?" ప్రశ్నించాను.

నవ్వాడతడు "ఓహో ఇంటర్వ్యూనా?"


"నేనూ నవ్వాను. చెప్పసాగాడతడు.

"నేను వచ్చి రెండేళ్ళయింది. ఇంక సంవత్సరం... ఒకే ఒక సంవత్సరం కంట్రాక్ట్ వుంది వెళ్ళిపోతాను... తర్వాత వెళ్ళిపోతాను... ఇక వీళ్ళు బ్రతిమాలినా సరే రానుగాక రాను! అతడి కళ్ళల్లో భయం... మాతృభూమిని వదిలి మళ్ళీ ఎక్కడ ఈ దేశానికి రావల్సి వస్తుందో ననే ఆందోళన.

"ఐ.సీ." తల పంకించాను... అతడి కళ్ళలోని భయం తాలూకూ నీడలు మాత్రం మాసిపోలేదు. సుధాకర్‌తో పరిచయ మయ్యాక కొంతవరకూ నా హెూమ్ సిక్‌నెస్ తగ్గిందనే చెప్పాలి... సుధాకర్ బాగా కలివిడి అయిన మనిషి... అతి తక్కువ కాలంలోనే మేమిద్దరమూ బాగా ఆత్మీయుల మైపోయాము.

సుధాకర్‌కి ఈ దేశానికి రావడానికి ముందే కొత్తగా పెళ్ళయింది. కొత్త భార్యనీ, తనకంటూ వున్న ఒకే ఒక ఆత్మీయురాలైన తల్లినీ వదిలి కడుపు చేత్తో పట్టుకుని యిలా దూరంగా విసిరి వేయబడ్డాడతడు.

వచ్చిన కొత్తల్లో భార్య జ్ఞాపకాలు తనని ఎంతగా తొలిచేసేవో వివరించి, వివరించి మరీ చెప్పేవాడు సుధాకర్. సంవత్సరకాలం గడిచిన తరువాత తల్లి మరణం సుధాకర్ని ఎంతగా తల్లడిల్ల చేసిందో కూడా నాతో పంచుకున్నాడు... ఆఖరి చూపు కూడా నోచుకో లేక పోయానని వాపోయాడు... తల్లి మరణం తర్వాత భార్య ఒంటరిదయి పోవడం అతడిని మరింత



బాగా మసిపట్టి పోయిన రాగి లేక ఇత్తడి పాత్రలను మొదట స్పిరిటులో ముంచిన గుడ్డతో తుడిచి ఆ తరువాత పాలిష్ పొడరు పెట్టి తుడిస్తే తళతళలాడుతూ ఉంటాయి.

కృంగ దీసింది. అయినా డబ్బు... డబ్బు... ఈ సంపాదించిన డబ్బుతో తను మంచి వ్యాపారం మొద లెట్టి సుజాతను ఆనందంగా వుంచాలి అని ప్లాన్ చేసేవాడు.

"రవీ! జీవితంలో నేను కోరుకోదగినవంటూ మరేమీ లేవు... నాకు 'నాది' అంటూ మిగిలిన వస్తువు కూడా మరేమీ లేదు "సుజా' తప్ప. 'సుజా'యే నా జీవిత పరమావధి... 'సుజా'ని కష్టపెట్టకూడదు.

"సుజా'ని అపురూపంగా చూసుకుంటాను.

సుజాని నా ప్రాణంతో సమానంగా సుఖపెడ్తాను.

నా జీవిత లక్ష్యం యిదే_ డబ్బు_ డబ్బు. వీటన్నిటికీ కావల్సింది డబ్బు. నీకు తెలీందేముంది ధనమూల మిదం జగత్. ఈ డబ్బు లేకే అమ్మా 'నేనూ ఎన్ని రోజులు పస్తులుండే వాళ్ళం... ఈ డబ్బులేకే ఎంత గానో చదవాలనే కోరిక వున్నా పై చదువులకి వెళ్ళలేక పోయాను... ఈ డబ్బు లేకే ఒకే ఒక్క జత గుడ్డలతో సంవత్సరాలు నెట్టుకొచ్చేవాడిని. రవీ డబ్బు... డబ్బు... డబ్బు... ఒక్క సంవత్సరం నేను కష్టపడగలిగితే జీవిత కాలమంతా సుఖంగా వుండగలను."

దాదాపు ప్రతీరోజూ యిదే చర్చ మా మధ్య జరుగు తూండేది.

సుధాకర్ మాట్లాడే ప్రతీ అయిదు మాటల్లోనూ ఒకటి సుజాతదై వుండేది. మేమిద్దరం కలిసి మాట్లా డుకునే ప్రతి పది నిముషాల్లో తొమ్మిది నిముషాలు సుజాతని గురించి. చెప్పేవాడు. ఇంత ప్రేమనీ, ఆరాధననీ గుండెల్లో దాచుకుని సుధాకర్ యింత దూరాన ఎలా వుండ గల్గుతున్నాడా అని ఆశ్చర్యంతో కూడిన బాధ కలిగేది నాకు... ఇంత గొప్ప ఆరాధ కుడిని భర్తగా పొందగలిగిన సుజాత చాలా అదృష్ట వంతురాలు అనుకునే వాడిని.

నేను డ్యూటీకి వెళ్ళి వచ్చి ఖాళీగా వుంటున్నానని సుధాకర్ నాతో పోట్లాడ్డం మొదలు పెట్టాడు.

"ఖాళీగా ఎందుకుండాలి. సంపాదనే ముఖ్యం. ఆ ధన సంపాదనకే కదా ఇంతదూరం వలస వచ్చాము. ఖాళీగా కూర్చుంటే ఎలా? ఆ డ్యూటీ లో వచ్చే డబ్బు నీ ఖర్చులకి అంతంత మాత్రంగా సరి పోతోంది. ఒక్క పూట తినీ తినకుండా యింటికి పంపుతున్నావు. రవీ, నా మాట విను. ఇక్కడ లేబరు చేసే పనులు చాలా వుంటాయి. ఎందుకంటే ఈ దేశాల్లో శ్రామికులంటూ ఎవరూ లేరు. అంతా దర్జాగా తిని కూర్చునే వాళ్ళే. ప్రయత్నిస్తే ఏదో ఒక పని దొరక్క పోదు నీకు" ప్రోత్సహించే వాడు పదే పదే. "ఏం పని దొరుకుతుంది సుధా... మళ్ళీ వీళ్ళకి తెలిస్తే నన్ను ఉద్యోగంలో వుండనిస్తారంటావా?" నిరాశగా అడిగాను.

"ఇదిగో అదే వద్దనేది. ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచించడం నేర్చుకోవాలి. వాళ్ళకి తెలిసినప్పుడు చూద్దాంలే అప్పటి సంగతి ఆలోచించుకోవచ్చు..." అంటూ వెన్ను తట్టాడు.

ఆ మర్నాడే ఖర్జూరపు చెట్లనుండి ఖర్జూరాన్ని కోసే పనికి కుదిరాను. ఆ పని చేయడం చాలా భయంకరంగా వుండేది. ఆ ముళ్ళు లోతుగా గుచ్చు కునేవి. కారుతోన్న రక్తంలో కూడా కాసులు కనబడేవి నాకు. ఆ సంపాదించిన డబ్బుని వేరుగా జాగ్రత్తగా దాచివుంచేవాడిని.

అయితే అది ఎంతో కాలం కొనసాగలేదు. అతి తక్కువ కాలంలోనే మా కంపెనీ నేను చేస్తోన్న ఈ ఎక్స్‌ట్రా వర్క్‌ని గుర్తించింది. ఫలితంగా నేను సమస్యల వలయంలో చిక్కుకున్నాను. దాదాపుగా నాకు ఉద్యోగం ఊడిపోయే పరిస్థితి వచ్చింది.

ఏ దేవుడో దయతలచి నట్లుగా మా ఇంజనీర్ నన్ను క్షమించి వార్నింగుతో వదిలి పెట్టాడు. మళ్ళీ బుద్ధిగా పని చేసుకోసాగాను. సుధాకర్ స్నేహంలో పది నెలల కాలం పది నిముషాల్లాగా గడిచి పోయింది. ఈ పదినెలల కాలంలోనూ ఓ పూట తినీ, తినకా దాదాపు అరవై వేలదాకా ఇంటికి పంప గలిగాను.

ఆ అరవై వేలలోనూ ఏజంటుకి పాతిక వేలు ప్లస్ దానితాలూకూ అయిదు రూపాయిల వడ్డీ మొత్తం కట్టి, అప్పు తీర్చి మిగిలిన సొమ్మని తన స్వంత ఖర్చుకి వినియోగించుకున్నాడు నాన్న పెద్ద చెల్లి పెళ్లి మళ్ళీ వాయిదా పడింది. కన్నీటితో వుత్తరం వ్రాసింది 'అమ్మ... ప్రాణం వుసూరు మంది. అయితే కొంతలో కొంత సంతోషించ దగిన విషయం నాన్న పాతిక వేల అప్పు తీర్చివేయడం.

మళ్ళీ సంపాదన తాలూకూ ఆతృతలో వడ్డాను. ఈ సారి డబ్బుని అమ్మ పేరుతో పంపడం మొదలు పెట్టాను. పెద్ద చెల్లి పెళ్ళి అయేంతవరకూ దయవుంచి నాన్నకి ఒక్క పైసా యివ్వవద్దని ఆర్డర్ పాస్ చేశాను... బాగా గింజుకున్నాడు నాన్న

ఇప్పుడు ప్రత్యేకించి వేరే లేబర్ పనేమీ చేయడం లేదు కానీ కొత్తగా పరిచయమైన ఓ టెయిలర్ ఫ్రెండ్ దగ్గర కెళ్ళి కూర్చునే వాడిని ఖాళీ సమయంలో... అతడికి రాత్రి పన్నెండింటి వరకూ

కావల్సినంత హెల్ప్ చేసేవాడిని... కొన్నాళ్ళ తర్వాత వారానికింత చొప్పున అతడే నా జేబులో వుంచే వాడు... నాకు మంచి మంచి బట్టలు కుట్టి పెట్టే వాడు.... ఎంత వారించినా వినలేదతడు. ఆ విధంగా నా ఖర్చులకి మరో దగ్గరి దారి ఏర్పడింది.

ఆ టెయిలర్ ఫ్రెండుకీ గిరాకీ బాగా పెరిగింది.

అనుకోని విధంగా నాకు ప్రమోషన్ వచ్చింది అదే సమయంలో... జీతం పెరిగింది. నేను వ్రాసినా, వ్రాయక పోయినా మమత దగ్గర్నుండి వుత్తరాలు వస్తూనే ఉన్నాయి.

ఓ సారి నా టెయిలర్ ఫ్రెండు వద్దనున్న అనేక మోడల్ స్నాప్స్‌లో ఓ అందమైన మోడల్ని ఎన్నుకుని మమతకి పంపాను. "నేను ఈ అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాను. నన్ను మర్చిపో" అంటూ కూడా వ్రాశాను.

తిరుగు టపాలో రిప్లై వచ్చింది.

"పిచ్చి రవీ... ఈ అందమైన అమ్మాయే కాదు, స్వయంగా ఆ ఊర్వశే దేవలోకం నుండి దిగి వచ్చినా మమతని కాదని నువ్వు మరొకర్ని కన్నెత్తి చూస్తావంటే నేను నమ్మను గాక నమ్మను... నా చదువును చూసి, మా కున్న లక్షల ఆస్థిని చూసీ, నువ్వు వెనక్కి తగ్గి నన్ను దూర దూరంగా నెట్టి- వేయాలని చూస్తున్నావే తప్ప మమత ఫోటో స్టాట్ కాపీ నీ మనసు లోపలి పొరల్లో వేరెవరికీ తెలీకుండా ప్రతిష్ఠించుకుని వున్నావు... నాకు తెలుసు నన్ను దూరంగా వుంచడం కోసం నువ్వు నిజంగానే వేరెవరినైనా పెళ్ళాడినా చూడు రవీ నేను మాత్రం నా జీవితంలోకి మరెవర్నీ ఆహ్వానించను... నీకు తెలుసు మమత చాలా పట్టుదల గల అమ్మాయి" అంటూ వ్రాసింది.

ఆ అమ్మాయి వ్యక్తిత్వానికీ, ఆ ఉత్తరం వ్రాసిన తీరుకీ నాకెంతో ముచ్చటేసింది. చిన్ననాటి నుండీ ఈకష్టాల్లోనే పెరిగి పెద్దయ్యాను... యేనాడూ సుఖపడి ఎరుగను.. ఇలాటి నా జీవితంలోకి మమత లాటి ప్రాక్టికాలిటీ వున్న అమ్మాయి అడుగు పెట్టడం నిజంగా అదృష్టమే అయినా... నాలాటి అసమర్థుడితో మమత ఎన్ని కష్టాలు నెదుర్కోవల్సి వస్తుందో తలచుకుంటే తనతో పెళ్ళి ఆలోచన సమర్థనీయంగా తోచలేదు నాకు.

రోజులు గడుస్తున్నాయి.

ఓ రోజు ఉదయం మా కంపెనీ డీల్ చేస్తోన్న ఓ బిల్డింగ్ కాంట్రాక్ట్ వర్క్‌లో నేను నిమగ్నమై ఉండగా సుధాకర్ రూమ్ మేట్, జ్యోతిరేంద్రబాబు నన్ను వెతుక్కుంటూ వచ్చాడు.

"రవీః అయామ్ సారీ... సుధాకర్ ఆత్మహత్యా ప్రయత్నం చేసి హాస్పిటల్లో వున్నాడు... ప్లీజ్ మీరు రావాలి" చెప్పాడు హిందీలో ఆదుర్దాగా.

షాక్ తిన్నాను నేను.

సుధాకర్ ఆత్మహత్యా ప్రయత్నమా? నాకు నమ్మకంగా లేదు. ఎప్పుడూ పాజిటివ్‌గా మాత్రమే ఆలోచించే సుధాకర్... తన చుట్టూ వున్న వాళ్ళని కూడా నెగిటివ్ ఆలోచన నుండి దూరం చేసే సుధాకర్ ఆత్మహత్య చేసుకోవడమా, ఇంపాజిబుల్ "నో... నో... నేన్నమ్మను" అరిచాను పెద్దగా.

జ్యోతిరేంద్రబాబు మా యూనిట్ ఇంజనీరు వద్ద పర్మిషను తీసుకొచ్చాడులా వుంది నన్ను తన కార్లో ఎక్కించుకుని నేరుగా హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళాడు.

మేము వెళ్ళేసరికి సుధాకర్‌కి స్పృహ రాలేదు. డాక్టర్ల అపారమైన యత్నంలో ప్రాణాపాయం తప్పింది. ఆ తర్వాత సుధాకర్‌ని ఒక్క క్షణం కూడా వదిలి వుండలేదు నేను. వచ్చే స్పృహ, పోయే స్పృహతో రెండు రోజులు భారంగా గడిచాయి. మూడో రోజు సాయంత్రం పూర్తిగా కళ్ళు తెరిచి నన్ను గుర్తించి కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. నిర్ఘాంత పోయాను.

"సుధా... బేలగా వుండడం... ఏడవడం అన్నది నీ అభిమతానికి విరుద్ధం. ఏదో చాలా పెద్ద కారణం వుండి వుంటేనే తప్ప నువ్విటువంటి ఘోర ప్రయత్నం చేసి వుండవని నా నమ్మకం... నేను తెలుసుకో వచ్చునని నువ్వు అనుకుంటే విషయం చెప్పు నేస్తం" అన్నాను ఆర్ద్రంగా.

సుధాకర్ నేత్రాంచలాలలో నుండి ముత్యాలు ఒక్కొక్కటే పొలిపోయి, నీరసించి పోయిన బుగ్గల మీద నుండి జారి పడుతున్నాయి. నామనసు నెవరో నొక్కి పట్టినట్లుగా అన్పించింది. ఈ రెండు, మూడు రోజుల్లోనే క్షయరోగిలా తయారయ్యాడు "సుధా."

గడ్డం బాగా పెరిగి పోయింది. కళ్ళులోపలికి వెళ్ళి పోయి గుంతలు పడ్డాయి... దవడలు పీక్కుపోయి ముఖంలో జీవకళ మాయమై ప్రేతకళ వచ్చింది.

జాలిగా సుధాకర్నే చూస్తున్నాను.

నా వైపే చూస్తూ చెప్పాడు సుధాకర్.

"సుజాత లేచిపోయింది"

అకుంఠితమైన ప్రేమ భావాన్ని ఆరాధననీ యెవరో డైనమైట్లు పెట్టి పేల్చిన వేసినట్లుగా, నా హృదయంలో వేయి సముద్రాలు ఒక్కసారిగా అల్లకల్లోలమై పొంగుతున్నట్లుగా.. యిదీ అని చెప్పలేని ఓ షాక్ లాటి బాధ నన్నావహించింది. నిర్భావంగా సుధాకర్ కళ్ళలోకి చూడసాగాను... అక్కడా శూన్యమే ఎదురై నా చూపుల్తో భేటీ పడుతోంది.

"సుజాత... సుజాత... లే...ప్చ... సుధా ఏంటి చెప్తున్నావు" తేరుకున్నాక తడబడుతూ ప్రశ్నించాను.

"అవును రవీ ఆ వార్త తెలిసిన మరుక్షణం నేను ఏమైపోతున్నానో నాకే అర్థంకాని అయోమయావస్థలో ఆత్మ హత్య తప్ప మరో మార్గం లేదని నమ్మాను... కానీ మై డియర్ ఫ్రెండ్... వంచన చేసిన ఓ చరిత్ర హీనురాలి కోసం నా జీవితాన్ని అర్పించడమన్నది ఎంత అర్థవిహీనమైనదో యిప్పటికి అర్థం చేసుకున్నాను" వగరుస్తునే అయినా స్పష్టంగా చెప్పాడు సుధాకర్.

"అసలు ఎందుకిలా జరిగింది?"

"ఏం చెప్తాం రవీ? ఆశగా ఈ నెలాఖరు కోసం ఎదురు చూస్తోన్న నాకు ఈ వార్త అశనిపాతంలా తగిలింది. తట్టుకోలేక పోయాను రవీ. ఎంత నిబ్బరంగా వుందామన్నా నా వల్ల కాలేదు" మళ్ళీ ముత్యాలు అతడి కొలకుల్లోనుండి చెక్కిలి మీదకి జారుతూ

"సుధా... ప్లీజ్... ప్లీజ్ సుధా" అంటూ అతడి భుజం మీద చేతిని వేశాను. అంతకన్నా అతడిని ఎలా ఓదార్చాలో నాకర్థం కాలేదు. సుజాత కోసం అతడు పడిన ఆరాటం. ఆప్త హృదయంతో సుజాతను గురించి అతడు చెప్తూన్నప్పుడు మెరిసే అతడి కళ్ళూ ఒకదాని వెంట మరొకటి జ్ఞప్తికి వచ్చి నా హృదయాన్ని కలచివేస్తున్నాయి.

ఆమె ఎంత దురదృష్ట వంతురాలు.

ఈ ఒక్క నెల రోజులు ఓర్చుకుని ఎదురు చూడ గలిగివుంటే జీవితమంతా స్వర్గసుఖాలను అనుభవించ గలిగి వుండేది... అనుకున్నాను.

సుధాకర్ తన జేబులో నుండి నలిగి పోయి మడతలు పడివున్న ఓ చీటీని తీసి నాకందించాడు. ఆతృతగా ఆ అక్షరాల వెంట నా కళ్ళు పరుగు తీశాయి.

"డబ్బు సంపాదన మీద వున్న ధ్యాస నీకు నా మీద లేదు. ఇప్పుడు తిరిగి వచ్చినా డబ్బు కోసం నువ్వు మళ్ళీ వెళ్ళొచ్చు. కోర్కెతో కాలిపోతోన్న నా నవయవ్వనాన్ని అడివి కాచిన వెన్నెల చేసుకుంటూ బ్రతకాల్సిన అవసరం నాకు లేదు... వయసునంతా వృధా చేసుకుని నీ కోసం ఎదురు చూస్తూ ముసలి తనంలో మనం కలిసి వుండి మాత్రం లాభం ఏముంది?

నాగుండె వీణియ తీగలు మీటిన సురేష్‌తో వెళ్ళి పోతున్నాను... నువ్వు పంపిన డబ్బు పట్టుకు పోతున్నందుకు క్షమించు... నువ్వెలాగూ సంపాదించు కోగలవు... "సుజాత" "

అనవ్వాంతో నా గుండె పేరుకు పోయింది.

ఈ ఉత్తరం చదివాక ఆరాధనే జీవితంగా బ్రతుకుతోన్న సుధాకర్ కళ్ళముందు శూన్యం నిండి ఆత్మహత్యా ప్రయత్నం చేయడంలో ఆశ్చర్యం లేదన్పించింది... సుధాకర్ కోలుకుని మనుమల్లో పడటానికి నెల రోజులు పైనే పట్టింది.

సుధాకర్ కాంట్రాక్టు పూర్తయినా తిరిగి వెళ్ళలేదు.

'నాకక్కడ ఎవరున్నారని వెళ్ళను రవీ?" ఇక నాకు ఇండియా అయినా ఒకటే సౌదీ అయినా ఒకటే' అనేవాడు నిరాశగా.

"నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకో సుధా_ ఏం అమ్మాయిలే దొరకరా అసలు నీ కెంత వయసుందనీ?" అంటూ సుధాకర్ని మరో పెళ్ళి కోసం ప్రోత్సహించే వాడిని. అతడు నా మాటని పెడచెవిని పెట్టేవాడు.

ఓ రోజు అమ్మ దగ్గర్నుండి వచ్చిన ఉత్తరం శుభవార్త మోసుకొచ్చింది.

"పెద్ద చెల్లికి పెళ్ళి కుదిరింది" అది... అది శుభవార్త అయితే అర్జంటుగా ఓ ముప్పై వేలు పంపాలి అన్నది మాత్రం కొంచెం బాధాకరంగా తోచింది.

ఉన్నట్టుండి ముప్పైవేలంటే నేను మాత్రం ఎక్కడ్నుండి తీసుకురాను? కళావిహీనమైన నా ముఖాన్ని చూసి నా చేతిలోని ఉత్తరాన్ని అందుకుని


"డోన్స్ వర్రీ బి హ్యాపీ" అంటూ నా వెన్ను తట్టాడు సుధాకర్.

ఫలితంగా భారత దేశంలో చెల్లి పెళ్ళి ఘనంగా జరిగింది. నా ఋణ భారం పెరిగింది.. నా బాధ్యత రెట్టింపైంది. అప్పటి కింకా నా కాంట్రాక్ట్ ఒక్క సంవత్సరం మాత్రమే వుంది. కావాలంటే పొడిగించుకో వచ్చు. అది వేరే సంగతి.

మళ్ళీ పనిలో పడ్డాను.. సంపాదనలో పడిపోయాను.

ఎప్పుడెప్పుడు ఈ ఒక్క సంవత్సరం పూర్తవుతుందా అని ఎదురు చూసే వాడిని. రెండో చెల్లి

[60వ పేజీ చూడండి]



వెల్లుల్లి వాసన, రుచి అంటే కొందరు ఇష్టపడరు. అయితే వెల్లుల్లి వలన గుండె జబ్బులు రావనీ, శిరోజాలు త్వరగా నెరవవనీ, ఆస్త్మా, దగ్గులు నివారించవచ్చనీ, కడుపులో నులి పురుగులు రావనీ వైద్య పరిశోధనలలో నిర్ధారణ అయింది.

## మమతకు దూరంగా...

[30వ పేజీ నుంచి]

పెళ్ళి కూడా జరిపించేస్తే ఆ తర్వాత తను కలో, గంజో త్రాగి బ్రతకవచ్చు. ఈ సంవత్సర కాలంలోనూ క్షణకాలం కూడా వృధా పోనీకుండా సంపాదనే ధ్యేయంగా బ్రతికాను. కొన్ని రోజుల పాటు తిండే తినకుండా జీవించేవాడిని. సుధాకర్ వద్దంటున్నా అతడి అప్పు తీర్చాను.

నా కాంట్రాక్ట్ పూర్తయి నేను ఇండియా వెళ్ళే సమయానికి సుధాకర్ కూడా నాతో పాటు స్వదేశం బయల్దేరాడు. అయితే యిద్దరమూ కూడా సెలవు మీద వెళ్తున్నట్లే వ్రాయించుకున్నాం... అయితే మా యిద్దరిలో ఏ ఒక్కరికీ తిరిగి వచ్చే, ఉద్దేశ్యం లేదు. అడుక్కు తినాల్సి వచ్చినా భారత్ లోనే వుండాలని నిర్ణయించుకున్నా న్నేను.

విమానం ఎక్కిన దగ్గర్నుండీ మమత నాగుండె తలుపులు తడుతోంది.

"చెల్లి పెళ్ళయ్యాక తనూ మమతని చేసుకుంటాడా? ప్చ్ అదెలా కుదుర్తుంది? సెటిలయినట్లేనంటూ అమ్మ వ్రాసింది... ఉన్న డబ్బంతా ఖర్చు చేసి చెల్లి పెళ్ళి జరిపించేస్తే మమతని తన జీవితంలోకితీసుకొచ్చి ఏం పెడ్తాడూ? పస్తులా?

ఏం తిని బ్రతగ్గలుగుతారు తాము ప్రేమతినా?

మళ్ళీ తను స్థిరపడాలి... అందుకు కొంచెం సమయం కావాలి.

భారత దేశంలో అడుగిడిన వెంటనే ఆనంద భైరవి పాడటం మొదలు పెట్టింది నా మనసు. బొంబాయి నుండి హైదరాబాదు వరకూ హద్దుల్లేని ఆనందంతో సాగింది మా ప్రయాణం... మమ్మల్నీ మా లగేజీని చూడగానే గల్ఫ్ నుండి వస్తున్నట్లుగా గుర్తించి చెకింగ్ ఆఫీసర్లు సెంట్ బోటిల్స్ కోసం, సిగరెట్టు పాకెట్ల కోసం అర్థించడం వింతగా తోచింది నాకు. వాళ్ళు యాచకుల కన్నా హీనంగా కన్పించారు నా కళ్ళకి.

* * * *

చెల్లి పెళ్ళికి అతి తక్కువ వ్యవధి ఉండడంతో సుధాకర్ని నేరుగా మా వూరికి రమ్మన్నాను... ఆ రోజుకి వస్తానంటూ వెళ్ళిపోయాడతడు. తనదంటూ మిగిలిన ఆయింటినీ, కాస్త పొలాన్ని విక్రయించి వస్తానని చెప్పాడు.

నేను యింటికి వెళ్ళే సరికి పెద్ద చెల్లి కూడా బాబుతో పాటు యిక్కడే వుండడం నాకెంతో సంతోషాన్నిచ్చింది... రెండు రోజులు సొదీలోని నా అనుభవాల్తో రెండు క్షణాల్లా గడిచిపోయాయి.

మూడో రోజు ఉదయం మెల్లగా చెప్పింది అమ్మ.

"స్వర్ణమొగుడు డబ్బు కోసం దాన్ని ఒకటే వేధిస్తున్నాడురా... మీ అన్నయ్య చాలా సంపాదిస్తున్నాడు కదా... మీ అమ్మ పేరుతో పంపుతున్నాడు కదా. వెళ్ళి మీ అమ్మ నడిగి ఓ యాభై వేలు పట్రమ్మంటూ పంపించాడట... డబ్బు తేలేక పోతే తిరిగి రావొద్దని శాసించాడట కూడాను" అమ్మ గొంతులో సుళ్ళు తిరుగుతోన్న బాధ ఎంత దాచుకుందామన్నా నా మనసుకి అర్థమైపోయింది.

బాధగా తలవంచుకుని కూర్చున్నాను. ఓ క్షణం గడిచాక అమ్మని ఓదార్చాను.

"బాధ పడకమ్మాః ఎలాగోలా చేద్దాం లే... ముందు మల్లి పెళ్ళి కానివ్వు" అన్నాను.

"మల్లి పెళ్ళి తప్పిపోయిందిరా" మళ్ళీ మరో పిడుగు నా నెత్తిమీద.

"అదేమిటమ్మా"

అవునుః క్రిందటేడు ఓ సారి 'మల్లీ'కి ఫిట్స్ వచ్చిందిరా... ఒక్కసారే మరి మళ్ళీ రాలేదు... ఈ సంగతి వాళ్ళకెలా తెల్సిందో... మరి జబ్బు మనిషిని కట్టబెట్టాలని చూస్తారా నిందించి చేసుకోమంటూ కబురు చేశారు"

"ఎల్లుండే కదా పెళ్ళి అనుకున్నాము"

"అవునుః కానీ జరగదు"



### నర్తకి
### జి. స్వాతి

కూచిపూడి నాట్యంలో కృషి చేస్తున్న జి. స్వాతి తొలుత శ్రీ సూర్య ప్రకాశ్ శర్మ వద్ద నాట్యం నేర్చుకోవడం ఆరంభించి, పన్నెండు సంవత్సరాలపాటు శ్రీ సత్యకుమార్ వద్ద నాట్యంలో శిక్షణ పొందింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం ద్వారా బి.కాం. (ఆనర్స్) ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైన స్వాతి ప్రస్తుతం ప్రముఖ నాట్యాచారులు వేదాంతం రాధేశ్యాం వద్ద తను నేర్చిన నాట్యానికి మెరుగులు దిద్దుకుంటున్నది.

కుమారి స్వాతి ఇంతవరకు వందకు పైగా నృత్య ప్రదర్శనలు ఇచ్చింది. శ్రీ సౌమిత్రితోపాటు 'శివగంగ: 'హరికీర్తనాచారి అన్నమయ్య', 'అయ్యప్ప స్వామి' 'భాగ్యనగర్' వంటి నృత్య నాటికలకు దర్శకత్వం వహించటంతో పాటు ముఖ్య భూమికలూ పోషించింది.

నృత్యంతో పాటు, చిత్ర లేఖనం, వీణ, సంగీతంలో కూడా ఈమెకు ప్రవేశం ఉంది. ఈ సంవత్సరం దిల్‌సుక్ నగర్ (హైదరాబాద్) జెసీస్ ఈమెను 'అవుట్ స్టాండింగ్ యంగ్ పర్సన్' అవార్డుతో సత్కరించారు.

— జి. మాధవీరెడ్డి

రెండు చేతులూ తల మీదుంచుకుని భారంగా కూలబడి పోయాన్నేను. రెండో రోజు సాయంత్రం సుధా వచ్చాడు. అప్పటికే షాక్ వలన జ్వరంతో నా శరీరం నీరసించి పోయింది... ముందు జ్వరమనే నమ్మాడు కానీ నా స్తబ్ధత చూసి విషయమేమిటో తెలుపమని కోరాడు.

వాడిదగ్గర దాచడాని కేముందని, అన్నీ వివరంగా చెప్పాను. ఆ రాత్రంతా నా ప్రక్కనే కూర్చుని సేవలు చేశాడు. తెలతెల వారుతూండగా నాకు మెలుకువ వచ్చింది. తదేకంగా నన్నే చూస్తూ 'రవీః నేను మల్లిని పెళ్ళి చేసుకుంటాను... ఎన్నింటికి ముహూర్తం' అంటూ ప్రశ్నించాడు సుధాకర్... నా కసలేమీ అర్థంకాక వింతగా వాడి వైపు చూశాను.

"రవీః నేను మల్లిని పెళ్ళి చేసుకుంటాను" మళ్ళీ చెప్పాడు తీవ్రంగా.

"సుధా... నువు... నువ్వు మల్లిని" అన్నాను నిర్ఘాంత పోతూ.

"అవును నేనే... నేను మల్లిని పెళ్ళి చేసుకుంటాను నీకేమైనా అభ్యంతరమా? రెండో పెళ్ళి వాడినని" అన్నాడు.

"ఛ... సుధా... నువ్వు... నువ్వు దేవుడివి" అంత కన్నా యింకేం మాట్లాడాలో తోచలేదు నాకు. మల్లి పెళ్ళి ఏ బంధుమిత్రులూ లేకుండానే, మా కుటుంబ సభ్యుల ముందు నిరాడంబరంగా జరిగిపోయింది. సుధాకర్ మీద నాకున్న నమ్మకం అంతటి గొప్పది.

నేను సంపాదించి తెచ్చిన డబ్బులో యాభైవేలు స్వర్ణకిచ్చి దాని కాపురం చక్కదిద్దాను. మిగిలిన డబ్బుని మల్లి పేరుతో బ్యాంకులో వేశాను... సుధా వద్దని వారించాడు. అన్నయ్య నాకంటూ ఏమీ యివ్వలేదనే భావన మల్లికి కలగ కూడదనే నేనలా చేశాను.

సుధాకర్ చిన్న ఫాన్సీ షాపు ఓపెన్ చేసి, వేరే యిల్లు అద్దెకు తీసుకుని మల్లిని తీసుకెళ్ళిపోయాడు.. మల్లి జీవితం అలా కుదుట పడింది.

అయితే నేను మళ్ళీ రోడ్డున పడ్డాను. ఉన్న డబ్బుతో ఆరు నెలల కాలం భారంగా గడిచింది... ఈ ఆరు నెలల్లోనూ ఆరు వేల సార్లు నాన్న నా ప్రయాణం గురించ్చి ప్రశ్నించాడు. ఆరు నెలల కాలంలో ఎంత డబ్బుని కోల్పోయామో లెక్కలు వేసి చెప్పాడు.

పైకి అనడం లేదు కానీ దాదాపుగా అమ్మ భావన కూడా యిదే.

డబ్బు... డబ్బు... డబ్బు... సంపాదనే తప్ప కొడుకు మనసూ, దాని భావాలూ ఖాతరు చేసే ఆలోచనే లేదు వాళ్ళిద్దరికీ... అయితే వాళ్ళంతా అనుకుంటున్నట్లుగా నేను ఖాళీగా లేను. ఇటలీ వెళ్ళడం కోసం ప్రయత్నం చేస్తున్నాను.

అక్కడ గల్ఫ్‌లా గొడ్డు చాకిరీ వుండదు... దేశం కూడ బావుంటుంది. పైగా అక్కడికైతే తర్వాతి రోజుల్లో నయినా మమతని నాతో పాటు తీసికెళ్ళొచ్చు.

సుధాకర్ బాగా నిలదొక్కుకున్నాడు... అయితే అతని దగ్గర కూడా పెద్దగా డబ్బు ఏమీ లేదు... అంతా షాపు మీద పెట్టేశాడు.

స్వర్ణ తీసికెళ్ళిన యాభైవేలూ ఖర్చు చేసేసి మళ్ళీ డబ్బు కోసం పుట్టింటికి పంపేశాడు స్వర్ణ భర్త. అయితే ఈ సారి స్వర్ణ వెళ్ళనని మొరాయించింది.

"అన్నయ్యా ఈ ధనదాహం మండుతోన్న కాష్టం లాంటిది. అజ్యం పోసే కొద్దీ అగ్ని జ్వాజ్వల్యమానంగా వెలుగుతూంటుంది. నువ్వు నన్ను అతడు పోరినప్పుడల్లా డబ్బిచ్చి పంపుతోంటే ఈ దాహం పెరుగుతుందే తప్ప తీరేది కాదు... అటువంటి వ్యక్తితో నేను రాజీ పడలేనన్నయ్యా... ఆ డబ్బేదో పెట్టి నాకో మిషను కొనివ్వు.. నీ మీద ఆధారపడకుండా నా పొట్ట నేను పోషించుకుంటాను. నా విలువ తెలునుకుని అతడు వస్తే, తప్పకుండా వెళ్తాను... నన్ను

గౌరవించలేనప్పుడు. అతడితో కాపురానికి వెళ్ళక పోవడమే మంచిది" నిశ్చయంగా చెప్పింది స్వర్ణ.

నా కంటే తరువాత పుట్టిన నా చిన్నారి చెల్లి చాలా ఎదిగి పోయినట్లుగా అన్పించింది. స్వర్ణ కోరినట్లే తనకో మిషను కొని పెట్టాను. అమ్మా నాన్న శాపనార్థాలు పెట్టారు. డబ్బిచ్చి చెల్లెలి కాపురం నిలబెట్టాల్సింది పోయి చెడగొట్టాలని చూస్తున్నానన్నారు.

అప్పటికే నేను సంపాదించడం లేదని నాన్న నామీద కోపంగా వున్నారు.

నా ఇటలీ ప్రయత్నాలు ఫలించలేదు.

మమత తరచుగా నన్ను కలసి పెళ్ళి ప్రస్తావన తీసుకొస్తోంది.

"రవీః నా చదువు పూర్తయింది... ఆడిటరు పుండరీ కాక్షయ్య గారి వద్ద అప్రంటీస్ గా చేరాను. ఇంట్లో వాళ్ళు నా పెళ్ళికి చాలా తొందర పడ్తున్నారు. ఇంత కాలం చదువు నెపంతో నెట్టుకొచ్చాను. ఇక వాళ్ళనా పడం నా తరం కాదు..."

బాధగా చూశాను మమత వైపు.

"నేను అసమర్థుణ్ణి మమతా... నీకు తెలీందే ముంది?నేను స్థిరపడకుండా పెళ్ళాడి నిన్నూ బాధలకి గురిచేయలేను. ఇక్కడ కూడా ఏదైనా ప్రైవేటు కంపెనీల్లో చిన్న ఉద్యోగం దొరుకుతుందేమోనని ప్రయత్నిస్తున్నాను... ఎక్కడా ఏమీ వీలు పడ్డం లేదు. చూస్తూనే వున్నావు కదా... ఇంట్లో కూడా రోజు రోజుకీ పోరు ఎక్కువైపోతోంది. ఇటువంటి పరిస్థితుల్లో నిన్ను తీసికెళ్ళి ఆ యింట్లో వుంచడం ప్రాక్టికల్‌గా తోచడం లేదు నాకు."

వెనుకనుండి ఎవరో నా భుజం తట్టారు.

రివ్వున వెనక్కి తిరిగి ఆ వ్యక్తిని చూసి ఆశ్చర్య పోయాను. అతడు మమత రెండో అన్నయ్య. నేను సౌదీకి వెళ్ళక మునుపు మమతను ప్రేమించిన నేరానికి నడివీధిలో రక్తమొచ్చేలా నన్ను చితక బాదిన వాడు. ఇంకెప్పుడూ మమతని కన్నెత్తి చూడవద్దంటూ శాసించిన వాడు. అతడు యిలా నా భుజం తట్టడం... ఆశ్చర్యం కాక మరేమిటి?

"రవీ... బీ బ్రేవ్ మై బోయ్... నువ్వు మీ తల్లి దండ్రులు చెప్పినట్లుగానే మళ్ళీ సౌదీకి వెళ్ళు... మరో రెండేళ్ళు ఎంతలో గడుస్తాయి. ఎంతో కొంత నీకోసం సంపాదించుకుని తిరిగిరా... ఇక్కడ ఉద్యోగం కోసం ఎదురు చూడ్డం, దొరికినా నిలదొక్కుకోడం కుక్క తోక పట్టుకుని గోదావరి ఈదినట్లే" చెప్పాడతడు.

"అన్నయ్యా ఏమిటి నువ్వు చెప్పేది? రవిని మళ్ళీ వెళ్ళి పొమ్మంటున్నావా" బాధగా అడిగింది మమత. "అంతకాలం పాటు అమ్మనీ, నాన్ననీ ఆపగలవా నా పెళ్ళి చేయకుండా..." అసలిప్పుడు నా వయసెంతని?" విసురుగా కొంచెం కోపం మిళితమై వుందా గొంతులో.

అదేమీ పట్టించుకోకుండా నా వైపు చూస్తూ చెప్పాడతడు.

"చూడు రవీ మా మమత చాలా పట్టుదల గల పిల్ల... ఎప్పటికైనా తన పంతం నెగ్గించుకునే తీరుతుంది... ఇంకా ఆ అమ్మాయికి నీతిపాఠాలు చెప్తూ దూరంగా వుంచాలని చూడక వెంటనే పెళ్ళాడు..."

నా గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి.

"ఇప్పుడు ఈ పరిస్థితుల్లో పెళ్ళా?" అన్నాను షాక్‌తో.

"పర్లేదు రవీ. నువ్వు పెళ్ళి చేసేసుకుని వెంటనే సౌదీ వెళ్ళిపో... మమతని నా దగ్గర వుంచుకుంటాను... నువు తిరిగొచ్చేంత వరకూ గుండెల్లో దాచుకుని చూసుకుంటాను. నీకు హామీ యిస్తున్నాను" ఆర్ద్రంగా చెప్పాడతడు.

నాకెందుకో యిదంతా మమత అన్నయ్య ఆడుతోన్న నాటకమేమో అన్పించిందో క్షణం.

"అదేంటీ మీ వద్దా? మీ నాన్నగారు రానిస్తారా మమతని"



**బాల ప్రతిభ**

**అశ్వని**

తిరుపతి అకాడమి ఆఫ్ ఇండియన్ డాన్సెస్ విద్యార్థిని కుమారి అశ్వని నృత్యంలో కనబరచిన ప్రతిభకి ప్రతిష్ఠాత్మకమైన తంజావూరు భారత నాట్య కళాపీఠం 'బంగారు' పతకం పొందింది.

నాలుగవ ఏటనుంచే నృత్యంలో శిక్షణ ప్రారంభించిన అశ్వని, పదవ ఏడు వచ్చేసరికే, పలు బహుమతులను, పండిత ప్రశంసలను అందుకోవడం బాల కళా లోకానికే గర్వకారణం. ఇంతవరకు రెండు వందలకు పైగా నాట్య కార్యక్రమాల్లో పాల్గొన్న అశ్వని, కేంద్ర ప్రభుత్వం వారి ఉపకార వేతనం పొందుతున్నది.

మద్రాసు 'శంకరాభరణం' ట్రస్టు వారు ఉత్తమ బాల కళాకారిణిగా అశ్వనిని సన్మానించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ ఫెడరేషన్ ఆమెని ఘనంగా సన్మానించాయి.

ఆగస్టు నెలలో అకాడెమీ ఆఫ్ ఇండియన్ డాన్సెస్ తరఫున అశ్వని పారిస్ (ఫ్రాన్స్) నగరంలోని చిల్డ్రన్స్ సొసైటీ ప్రదర్శనలలో పాల్గొని విదేశీయుల మెప్పును సైతం పొందింది.

— ఎన్.ఎస్. ప్రసాద్

"అన్నయ్య యిప్పుడు మాయింట్లో వుండడం లేదు రవీ పెళ్ళయింది వేరేగా వుంటున్నాడు... నీకు తెలుసా రవీ మా అన్నయ్య ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు" అన్నది నవ్వుతూ.

"అవును ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. అందుకే యిప్పుడు నాకు ప్రేమ విలువ తెల్సింది. 'ప్రేమ' అనే ఈ రెండక్షరాలు యెంత మధురమైనవి. ప్రేమ నా దృష్టిలో జీవితం కన్నా కూడా గొప్పది. ఈ చిటికెడంత ఆత్మీయత కోసం. నీకు నేనున్నాను అనే మనసు కోసమే కదా ఈ నిరంతర ఆరాటం. అందుకే మమతని నాతో వుంచుకుని జాగ్రత్తగా నీకప్పగిస్తాను... అయితే నువు మాత్రం పెళ్ళాడి వెళ్ళాలి" నిశ్చయంగా చెప్పాడతడు.

మౌనంగా వుండిపోయాన్నేను... మమతని పెళ్ళి చేసుకోవడానికే నిశ్చయించుకున్నాను... మాయింట్లో వాళ్ళు నామీద యుద్ధం ప్రకటించారు... స్వార్థపరుడి వన్నారు. స్వసుఖం చూసుకున్నావన్నారు. యింకా యింకా చాలా చాలా అన్నారు... అయితే సుధాకర్ వాదన మరోలా వుంది... పెళ్ళాడి భార్యని ఇక్కడి వదిలి దూరంగా వెళ్ళటం మంచిది కాదు అన్నది' సుధాకర్ వాదన.

మమత గురించి అతడికి పూర్తిగా తెలీదు. అందుకే సుజాతని దృష్టిలో వుంచుకుని అతడలా అనివుండ వచ్చు. నేను వెంటనే సౌదీ ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకున్నాను... ఇది నిజంగా చాలా బాధపడాల్సిన విషయమే.

మమత కోరినట్లుగానే తనని నా జీవిత భాగస్వామిని చేసుకున్నాను. ఇటు నా తల్లిదండ్రులు కానీ, అటు మమత తల్లిదండ్రులు కానీ పెళ్ళికి హాజరు కాలేదు. ఇదంతా నేను ముందే వూహించిందే కనుక పెద్దగా బాధ పడలేదు. అయితే 'అమ్మ'... తల్లి ప్రేమని గురించి కవులంతా కీర్తిస్తూ వ్రాస్తారే అలాటి అమ్మకి కూడా కేవలం నేను సంపాదించే డబ్బే తప్ప నా సుఖం అఖ్ఖర్లేదా?

మమత తల్లి దండ్రులు చివరి క్షణం వరకూ మా పెళ్ళి ఆపడానికి ప్రయత్నిస్తూనే వచ్చారు కానీ సాధ్యం కాలేదు.

పది రోజుల పాటు దివిలోని స్వర్గాన్ని తెచ్చి భూమ్మీద వుంచి, స్వర్గ సుఖాలన్నింటినీ మా స్వంతం చేసుకున్నాము... మమత యిప్పుడు నిండుగా పరిపూర్ణంగా కన్పిస్తోంది.

* * *

మళ్ళీ నేను శాంతాక్రజ్ విమానాశ్రయంలో అడుగు పెట్టాను.

ఈసారి ఒక్కొక్క అడుగూ నేను ముందుకు సాగుతోంటే నా మనసు ఒక్కొక్క అడుగూ వెనక్కి వేసి మమత వైపుగా సాగిపోతోంది.

కానీ తప్పదు.

ఒకప్పుడు నా వాళ్ళ కోసం, నా కుటుంబ సభ్యుల జీవితాన్ని చక్కదిద్దడం కోసం నేను పరాయి దేశం వెళ్ళాను. వాళ్ళ కోసం నేనెంత శ్రమించినా నేను వాళ్ళ కేమీ చేయలేదనీ, అసమర్థుణ్ణనీ నిందిస్తూనే వున్నారు.

ఈ సారి మరెవరి కోసమో కాదు నా కోసం... కేవలం నా కోసం, నా మమత కోసం, మా యిద్దరి జీవితాల కోసం, భవిష్యత్తు గురించి నేను దూరంగా వెళ్తున్నాను... మమతకి దూరంగా.

ఏ చోటికైతే ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్ళకూడదని నేను నిర్ణయించుకున్నానో అదే ప్రదేశానికి నన్ను మోసుకుంటూ బయల్దేరింది ఎయిర్ బస్.

ఆకాశం మబ్బు పట్టి మనసు వికలమైనట్లుగా వుంది.

ఇప్పుడు వెండి అంచును దిద్దుకున్న మబ్బు తునకలు నాకు చిత్ర విచిత్ర భంగిమల్లో కన్పించడం లేదు కేవలం మమత రూపం తప్ప.